సమాచార విభాగం, కేంద్రీయ కార్యాలయము
ఎస్. బి. ఎస్ మార్గ్, ముంబాయి-400001
ఫోన్: 91 22 2266 0502/ ఫ్యాక్స్: 91 22 2266 0358

భారతీయ రిజర్వు బ్యాంకు
RESERVE BANK OF INDIA
www.rbi.org.in

**తేదీ: 13/05/2019**

## గోమ్‌తీ నగరియా సహకారి బ్యాంక్ లి., జాన్‌పూర్ (ఉత్తర్ ప్రదేశ్) – రిజర్వ్ బ్యాంక్ జారీచేసిన నిర్దేశాల ఉపసంహరణ

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ఇండియా, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు), సెక్షన్ 35 A క్రింద, **గోమ్‌తీ నగరియా సహకారి బ్యాంక్ లి., జాన్‌పూర్‌కు (ఉత్తర్ ప్రదేశ్)** జులై 03, 2017 తేదీన నిర్దేశాలు జారీ చేసినది. ఈ నిర్దేశాలు ఎప్పటికప్పుడు, మార్చబడుతూ, పొడిగించబడుతూ వచ్చాయి. చివరిసారి అక్టోబర్ 30, 2018 తేదీన జారీచేసిన ఆదేశాలద్వారా, మే 10, 2019 వరకు పొడిగించబడ్డాయి.

రిజర్వ్ బ్యాంక్, ప్రజాశ్రేయస్సు దృష్ట్యా ఈ నిర్దేశాలు ఉపసంహరించుట అవసరమని భావించి, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 (కో-ఆపరేటివ్ సొసైటీలకు వర్తించేమేరకు) సెక్షన్ 35 A, సబ్-సెక్షన్ (2) ద్వారా తమకు దఖలుపరచబడిన అధికారాలతో, **గోమ్‌తీ నగరియా సహకారి బ్యాంక్ లి., జాన్‌పూర్, ఉత్తర్ ప్రదేశ్‌కు** జారీచేయబడి (ఎప్పటికప్పుడు మార్పు చేయబడిన) నిర్దేశాలు, ఇందుమూలముగా ఉపసంహరించినది.

ఈ విషయమై జారీచేసిన ఆదేశాల ప్రతి, ప్రజల సమాచారంకొరకు, **గోమ్‌తీ నగరియా సహకారి బ్యాంక్ లి.,** ఆవరణలో ప్రదర్శించబడినది. ఇప్పటినుండి బ్యాంకు యథావిధిగా బ్యాంకింగ్ కార్యకలాపాలు కొనసాగిస్తుంది.

**శైలజా సింగ్**
**డిప్యూటీ జనరల్ మానేజర్**

**పత్రికా ప్రకటన: 2018-2019/2661**